## కిస్‌మీ స్టోరీస్-13

# అనైతికం

**- అక్కపెద్ది వెంకటేశ్వర శర్మ**

"చెడిపోవటమంటే ఏమిటసలు?

శీలాన్ని కాపాడుకోవటం లేదా పోగొట్టుకోవటం అనే మాటలకి అర్థమేమిటి? అయినా - తను చేస్తోంది ప్రాణం పోయేంత తప్పేమీకాదుగా... ప్రాణాలు నిలబెట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నమేగా!"

ఒకటి కాదు... 'అనైతికం' అనే నాలుగే అక్షరాలూ తమ నలుగురి ప్రాణాలనీ కాపాడుతున్నయ్!

ఈ ప్రపంచంలో ఒకటి పొందాలనుకుంటే తప్పనిసరిగా మరొకదాన్ని పోగొట్టుకోవాలిసిందేగా. ఎవరూ ఎవరికీ ఊరికే, తేరగా ఏ సహాయమూ చేయరు. ప్రతిఫలంగా ఏదో ఒకటి ఆశిస్తారు. తనూ అదే చేస్తోంది. తమ అవసరాలు తీరాలంటే... కొద్దిగా... కొద్ది కొద్దిగానైనా చెడిపోక... అదే... సర్దుబాటు చేసుకోక తప్పటంలేదు. ఇదేనా చెడిపోవటమంటే?

మొగుడు ఉద్యోగం చేస్తూ సంసారాన్ని నిర్వహిస్తున్నంత కాలం యింట్లోంచి కాలు బయట పెట్టాల్సిన అవసరం రాలేదు. పద్మావతికి, తన భర్త పవన్‌కుమార్ ఆఫీస్ యూనియన్ మెంబర్‌గా ఎప్పుడూ బిజీగా ఉండేవాడు. ఏ రోజూ రాత్రి పదయితేగానీ యింటికి చేరేవాడు కాదు. అదేమంటే యూనియన్ నిర్వహించటం అంటే అంత తేలికకాదనేవాడు.

అసలు భర్త మాటల్లో నూరోవంతు కూడా అర్థమయేవి కావు పద్మావతికి. ఒకటి రెండుసార్లు తప్పని సరిగా అతడితో కలిసివాళ్ల ఆఫీసులో జరిగిన యూనియన్ మీటింగ్స్‌కి వెళ్లిందామె. మైక్ పట్టుకుని ఆవేశంతో రౌద్రంగా ఊగిపోతూ ప్రసంగిస్తున్న భర్తవేపు ఆశ్చర్యంగా చూసింది.

కేవలం పదో క్లాసుదాకానే చదువుకున్న ఆమెకి వాళ్లు తమ ప్రసంగాల్లో మాట్లాడే విషయాలేకాదు పదాలూ అర్థమయేవి కావు.

కార్మిక కర్షక విద్యార్థిమేధావి ఐక్యత వర్థిల్లాలి... సామ్రాజ్యవాదుల నిరంకుశత్వాన్ని పోద్రోలాలి... కాంబోడియా విప్లవం... సోమాలియాలో ఆకలి చావులు... లంపెన్ వర్గాలు... కుహనా సంస్కర్తలు... ష్... ఏమిటేమిటో మాట్లాడారు చాలామంది. పూర్తిగా ఆపదాలు తెలియకపోయినా విషయం మాత్రం కొద్దిగానైనా బోధపడింది పద్మావతికి.

తన భర్తా- అతడిలాంటి యూనియన్ వాళ్లూ అందరికీ సమానావకాశాలు కావాలని పోరాటాలు చేస్తారని.

మొదట్లో ఆ ప్రసంగాలు ఆమెనీ కొద్దిగా ఎమోషనల్‌గా ఆకర్షించినా వాస్తవ పరిస్థితులు అవసరాల రూపంలో పెరుగుతూన్న పట్టించుకోని భర్త వైఖరికి క్రమంగా విరాళు చోటు చేసుకునేదామెలో.

'ఉద్యోగులనీ కార్మికులనీ అశ్రద్ధ చేస్తున్న యాజమాన్యాలు' అంటూ అనర్గళంగా ప్రసంగించే తన భర్తలాంటి లీడర్స్ యిళ్లలో తమ భార్యలని అశ్రద్ధ చేయటాన్ని ఎవరు ప్రశ్నించాలి?- అనే ఆలోచన ముల్లులా బాధించేదామెని.

అలా బాధపడుతూనే కాంప్రమైజ్ అయిపోయింది అతడితో.

కూతురూ కొడుకూ... వాళ్లని తయారు చేయడం స్కూళ్లకి పంపటం పాఠాలు చెప్పటం... యిలా పద్మావతి బిజీగా ఉంటే క్రమంగా యూనియన్ సెక్రెటరీ స్థాయికి ఎదిగాడు పవన్‌కుమార్. పదవి పెరిగిన కొద్దీ భార్యా పిల్లలతో అతడు గడిపే టైం క్రమంగా తగ్గిపోయింది. పొద్దుకులూ మీటింగులూ- గొడవలూ... అవి తప్ప ఇల్లు- సంసారం వీటి గురించిన ధ్యాస సన్నగిల్లిపోయింది.

పిల్లలు హైస్కూలు చదువులు దాటేసరికి డబ్బు చాలాకపోవటం అనే 'భూతం' తమ సంసారాన్ని మబ్బులా కప్పేయటం అర్థమైన కొద్దీ పద్మావతి భయంతో గజగజలాడిపోయేది.

ఓ రోజు భర్త మంచి మూడ్‌లో ఉన్నప్పుడు అడిగింది మెల్లిగా.

"ఎందుకొచ్చిన యూనియన్ గొడవలు. పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. మనకి వెనక ఆస్తులేమీ లేవు. వచ్చే జీతం అతి కష్టం మీద కనీస అవసరాలకి మాత్రమే సరిపోతోంది. కొంచెం... యింకొంచెం డబ్బు ఎక్కువ వచ్చే ఏదైనా పార్ట్‌టైం జాబ్ చూసుకోరాదూ."

"ష్... యూనియన్ సెక్రెటరీగా వాళ్లంతా నా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్లకి ద్రోహం చేసి బయటికి రాలేను." అన్నాడతను స్థిరంగా.

"పోనీ... యూనియన్‌లోనే ఉండండి. సాయంత్రాలు ఏదైనా జాబ్..."

"ష్... టైం చాలదు. పని కాగానే యూనియన్ ఆఫీసుకి వెళ్లాలి... అక్కడ ఊపిరాడని సమస్యలు... నీకర్థంకాదులే" అన్నాడతను భార్యని మీదకి లాక్కుంటూ.

పావుగంట తర్వాత చీరని సరిచేసుకుని చూరువేపు చూస్తూ ఆలోచన లోపడింది పద్మావతి.

టైంకి కంచంలో వడ్డించి డబ్బాకట్టి టిఫిన్ అందిస్తే వెళ్లిపోతాడు. రాత్రి ఏ పదింటికో వస్తాడు. భోంచేశాక కోరిక పుడితే దగ్గరకి లాక్కుంటాడు. ఈ జీవితం యింతేనా... ఎదుగూ బొదుగూ లేకుండా యిలా సాగాల్సిందేనా?

ఆ మాత్రం సుఖంగా కూడా జీవితం సాగించలేమని ఓ రోజు పిడుగులాంటి వార్త తెలిసిందామెకి. నెత్తిమీద పిడుగు పడ్డట్టుగా అదిరిపోయింది.

కారణం... పవన్‌కుమార్ సస్పెన్షన్!

యూనియన్ గొడవల్లో రెచ్చిపోయి వాళ్ల ఆఫీసర్ మీద చెయ్యి చేసుకున్నాడనే ఆరోపణతో అతడిని యాజమాన్యం సస్పెండ్ చేసింది.

దాంతో ఏం చేయాలో పాలుపోలేదు పద్మావతికి.

వచ్చే జీతంతోనే యిల్లు గడవటం కష్టంగా ఉంది. సస్పెన్షన్ కాలంలో సగం జీతమే వస్తే... తిండి ఖర్చు... యింటద్దె... పాలబాకీ... రేషన్... పిల్లల ఫీజులూ ... అన్నీ సమస్యలే... ఏం చేయాలి?

నాలుగు నెలలు గడిచేసరికి యింట్లో దరిద్రదేవత యినప గజ్జెల తాండవం చేయటం తెలిసొస్తోంది క్రమంగా.

మెళ్లో బంగారపు గొలుసూ చేతి గాజులూ అవసరానికి ఆకలి తీర్చే అన్నం మెతుకులుగా అరిగిపోయినయ్.

సస్పెన్షన్ అయినప్పటి నించీ పవన్‌కుమార్ ప్రవర్తన కూడా వింతగా మారిపోయింది. విచారణ జరుగుతోందేమో- ఎప్పటికప్పుడు భవిష్యత్తుని గురించి భయం భూతంలా దడ పుట్టించేది. గడ్డం చేసుకోడు. శుభ్రమైన బట్టలు వేసుకోడు. ఎప్పుడూ ఏవేవో కాగితాలు ముందేసుకుని దీర్ఘంగా ఆలోచిస్తూ గడుపుతాడు. పగలంతా ఎక్కడ తిరుగుతాడో తెలియదు. చీకటి పడ్డాక యింటికొస్తాడు. పెళ్లాం పిల్లల మీద

విసుక్కోవడం ఎక్కువైంది.

భర్తని చూస్తున్న కొద్దీ .పద్మావతిలో భయం రెట్టింపవుతోంది. సస్పెన్షన్‌లోంచి బయటపడి మళ్లీ ఉద్యోగం ఉంటే సరే... కానీ అలా కాకుండా... ఆపైన ఊహించ డానికే గజగజలాడిపోయేది.

ఓరోజు రాత్రి అడిగింది ఊపిరి బిగబట్టి.

''మీరేమీ అనుకోనంటే... మీ సస్పెన్షన్ తేలేదాకా కాస్త చన్నీళ్లకి వేన్నీళ్లలా... నేనెక్కడైనా ఓ చిన్న టీచర్ ఉద్యోగం...''

భార్య ముఖంలోకి అదోలా చూశాడ తను. టెంత్ చదివే బాబూ... ఇంటర్ చదివే పాపా... వాళ్లకి చిన్నప్పటినించీ పాఠాలు చెప్పే ఆమె గత ఆరు నెలలుగా ఇరుగుపొరుగు పిల్లలకి పాఠాలు చెప్పటాన్ని గమనిస్తూనే ఉన్నాడు.

''నీ యిష్టం...'' అన్నాడు పొడిగా.

భర్త అంగీకారం దొరికినా ఉద్యోగం దొరకటం అంత తేలిక్కాదని తెలుసామెకి. అయినా ప్రయత్నించింది. కనిపించిన ప్రతిస్కూల్ గేట్లోనూ అడుగుపెట్టింది.

నెలరోజులు తిరిగాక ఓ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో టీచర్ ఉద్యోగం దొరికింది.

ఆమెని యింటర్వ్యూ చేసిన కరస్పాండెంట్- కం - ప్రిన్సిపాల్ నారాయణరావు ఆమెకేసి ఆసక్తిగా చూశాడు.

ముప్పయ్ ఎనిమిదేళ్ల వయసులో కూడా అందంగా, పొందిగ్గా ఉన్న అవయవ సంపదతో ఆకర్షణీయంగా కన్పించే పద్మావతి... అవసరం కోసం జీవితంలో మొదటిసారిగా గుమ్మందాటి బయట ప్రపంచంలోకి అడుగు పెట్టాక...

ఇంతకుముందు ఎక్కడైనా పనిచేశారా?...

చెప్పింది పద్మావతి తన పరిస్థితిని అంయిష్టంగానే. పదో క్లాసుదాకానే చదువుకుంది కాబట్టి అర్ధాంతరంగా జాబ్ మానేసిన మరో టీచర్ స్థానంలో ప్రైమరీ క్లాసులు తీసుకోమన్నాడు.

అతడి గదిలోంచి వచ్చేముందు పిలిచాడు.

గిరుక్కున వెనక్కి తిరిగింది.

''మీరు నాకు బాగా నచ్చారు. ఐమీన్.. రా స్కూల్ పేరుని మరింత గొప్పగా రాణించేలా పిల్లలని ట్రైనప్ చేస్తార నేంతగా...''

అతడి చూపుల్లో ఏవేవో అర్థాలు స్ఫురిస్తూంటే భయం భయంగానే



బయటికొచ్చిందామె.

నెల రోజుల తర్వాత రెండు వేల మూడొందలు- అని రాసున్న శాలరీ రిజిస్టర్‌లో సంతకం చేసి కేవలం పన్నెండొందల జీతం తీసుకుంటూనే పద్మావతి చేతులు సన్నగా వణికినయ్. మోసగించబడటానికి తనూ సిద్ధమేనన్నట్టు తను చేసిన సంతకం తననే వెక్కిరిస్తున్నట్లనిపించిందామెకి.

అదీ కొద్ది క్షణాలు మాత్రమే. గడచిన నెల రోజుల్లోనూ తన మీద ప్రత్యేకమైన శ్రద్ధ చూపించే ప్రిన్సిపాల్‌ని చూసినప్పుడల్లా ఆమె ముఖంపై చిరునవ్వు గర్వంగా మెరిసేది. ఆయన తన మీద శ్రద్ధ చూపించడానికి కారణం తను అందంగా ఉండటమేనని పద్మావతికి తెలుసు. మొత్తం పదహారుమంది టీచర్సనీ వరసగా నిలబెడితే వాళ్ల మధ్య తనే స్మార్ట్‌గా మెరిసిపోతుందని తెలుసామెకి!

వారానికోసారి జరిగే టీచర్స్ మీటింగ్‌లో రిపబ్లిక్‌డే ఉత్సవాల ఏర్పాట్లలో... యిలా ప్రతిసారీ తనకి ప్రత్యేకమైన గుర్తింపు యిస్తున్న అతడి పట్ల ఆమెకి తెలియకుండానే ఏదో కృతజ్ఞతా భావం మొదలైంది.

దాదాపు భర్త వయసే అతడిది. అయితేనేం... పదేళ్ల క్రితం స్థాపించిన స్కూల్‌ని తెలివిగా పాపులర్ చేశాడు. యివాళ బాగా పేరున్న స్కూల్స్‌లో నారాయణరావు స్కూలూ ఒకటి. నెలకి యిరవైమందికి జీతాలుగా నలభయ్‌వేలు యిస్తున్నాడంటే ఆదాయం ఎంతుండాలి?

తన భర్త పద్దెనిమిదేళ్ల క్రితమే ఉద్యోగంలో చేరాడు. కానీ ఏం సాధించాడు- సస్పెండ్ కావటాన్ని తప్ప!

మొదటిసారి జీతంతో హుషారుగా స్వీట్సూ- పూలూ- పళ్లూ తీసుకుని యింటికొచ్చింది పద్మావతి. ఏదో తెలియని అనిర్వచనీయమైన ఆనందంతో ఆమె ముఖం వెలిగిపోతోంది.

రాత్రి గోరు వెచ్చటి నీళ్లతో స్నానం చేసింది. యిస్త్రీ చేసిన చీరకట్టుకుంది. పిల్లలు పడుకున్నాక-

తన సంపాదనతో కొనుక్కున్న పూలు పెట్టుకుని... తనే స్వయంగా కొన్న స్వీట్‌ని భర్తకి తినిపించి తనంతట తానే అతడిని అల్లుకుపోతూంటే... తనలోంచి సరికొత్త ఆవేశం సెగలు కక్కడం తెలుస్తోందామెకి..!

అది మొదలు...

కేవలం యిల్లు గడవటం కోసం చేరిన జాబ్ ఆకర్షణగా మారిందామెకి. తన మీద ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ చూపించడం- సీనియర్ టీచర్స్ అది చూసి కుళ్లుకోవటం గమ్మత్‌గా అనిపించేది.

తనకి తెలియకుండానే ఆమెలో బ్యూటీ కాన్షస్‌నెస్ పెరిగింది. ఇన్‌స్టాల్‌మెంట్‌లో నాలుగు చీరలుకొంది. అలంకరణ మీద శ్రద్ధ పెరిగాక- అందంగా తయారై స్కూల్లోకి అడుగు పెట్టగానే తనని చూసిన నారాయణరావు కళ్లు తళుక్కుమనటం ఆమెలో వింతైన గర్వాన్ని కల్గించేది.

రిపబ్లిక్‌డే మరో నాలుగురోజులుందనగా...

పిల్లలచేత ఏదో డ్రామా రిహార్సల్ చేయించమన్నాడు ప్రిన్సిపాల్. దాంతో సాయంత్రాలు అక్కడే ఉండిపోక తప్పటంలేదామెకి. అది కష్టమైనా ఆ డ్రామాని చక్కగా వేయిస్తే మిగతా టీచర్స్ కన్నా తను గొప్పగా ఎలివేట్ అవుతుందనే ఊహతో చీకటిపడేదాకా ఉండేది పద్మావతి.

ఓరోజు రిహార్సల్స్ తర్వాత బయల్దేరుతూంటే అడిగాడు నారాయణరావు.

''ఇక్కడినించి మీ యిల్లు చాలా దూరం కదూ...''

తలూపింది పద్మావతి చీరకొంగుని భుజాల చుట్టూ కప్పుకుంటూ

''మరి... అంత దూరం బస్‌లో వెళతావా... వెరీ బేడ్... కమాన్... నా కారులో డ్రాప్ చేస్తాను.''

''ఫర్వాలేదుసార్...'' మొహమాటంగా అందామె.

''కమాన్సైసే'' అదోలాంటి కమాండ్‌తో ధ్వనించింది నారాయణరావు కంఠం.

కారులో అతడి పక్కన కూచోగానే వింతైన గగుర్పాటు ఆమెలో. దర్జాగా మారుతీకారు స్టార్ట్ చేస్తూ అడిగాడు.

''ఇలా రోజూ లేటవుతోందని మీ ఆయన ఏమైనా అంటున్నారా?''

''అబ్బే... అదేం లేదు'' కంగారుగా అంది.

''నాకు తెలుసు. అందుకే ఎక్స్‌ట్రావర్క్‌కి ఎక్స్‌ట్రా పేమెంట్ చేస్తాను. ఓకే. ఈ డ్రామాని సక్సెస్‌ఫుల్‌గా స్టేజ్ చేస్తే మన స్కూల్ డే డ్రామాకి నిన్నే యిన్‌ఛార్జ్‌గా చేస్తాను. అదీ సక్సెస్ చేస్తే... నెక్స్ట్‌యియర్ నీకు ఫుల్ శాలరీ యిస్తాను. వాడ్డూయూసే...''

తలూపింది పద్మావతి బిడియంగానే.

జీవితంలో మొదటిసారి మారుతీకారు ఎక్కిన అనుభవం గమ్మత్‌గా వుంది. రోడ్డు మీది గతుకుల్లో మెత్తగా ఊగుతూ కారు కదులుతూంటే మాటలతో అతడు తనని పొగిడేస్తుంటే... ఏదో వింతైన అనుభూతి ఆమెని వివశురాల్ని చేస్తోంది. తనకీ ఫుల్ శాలరీ వస్తే... జీవితంలో చిన్న చిన్న అవసరాలూ తీరిపోతే...


''మాట్లాడవేంటి?''

హఠాత్‌గా ఊహల్లోంచి తేరుకుని ఉలిక్కిపడింది పద్మావతి- అతడి ప్రశ్నకి కాదు... తన కుడి తొడమీద అతడి ఎడమ చేయి పడటంతో. ఆ స్పర్శకి ఒక్కసారిగా ఒళ్లంతా జలదరించినట్లయింది.

''సా...ర్...'' ఏదో అనబోయింది భయంగా.

తొడ మీది అతడి చేతిని తోసేయడానికి ముందుకి కదిలిన ఆమె చేతిని తన చేత్తో పట్టి ఆపేశాడతను. మెత్తటి ఒళ్లో ఆమె చేతి మీద అతడి చేయి గుప్పెటగా బిగుసుకుంది.

పద్మావతి గుండె వాలీబాల్‌గా ఎగురుతోంది. అతడు ప్రిన్సిపాల్... తను టీచర్... కాదని తోసేస్తే... అతడు జాబ్ లోంచి తీసేస్తే... యిప్పుడిప్పుడే కట్టుకుం



టున్న ఊహల యిసక గూడు కుప్పలా కూలిపోతే...

అతడి చేయితొడని చీరమీంచే మెత్తగా నిమురుతోంది. ఓ చేత్తో డ్రైవ్ చేస్తూ అంటున్నాడు.

"పద్మా... ఐ లైక్ యూ... నా భార్య పోయి నాలుగేళ్లయింది. ఇన్నేళ్లుగా ఏ ఆడదాన్నీ చూసి నేను చలించిపోలేదు. కానీ నిన్ను చూడగానే ఎందుకో నాలో సంచలనం.

మాట్లాడుతూనే తొడ మీంచి చేతిని ఆమె నడుమ్మీదకి జరిపిదగ్గరగా లాక్కున్నాడు.

కళ్లు చూసి తెరిచేలోగానే...

మెరుపులా అతడు తనని మీదకి లాక్కుని తన బుగ్గ మీద గాఢంగా ముద్దు పెట్టటంతో కంగారుగా దూరంగా జరిగింది పద్మావతి. ఆ తర్వాత మరేం చేయకుండా బుద్ధిగా

## సుమన్ - నగ్మా

*నగ్మా పెళ్ళి వేసుకుందన్న వార్తలు వస్తున్న ఈ నేపథ్యంలో చాలారోజుల తర్వాత నగ్మా నటించబోతున్నట్లు విశ్వసనీయవర్గాల నుండి వార్తలు వస్తున్నాయి. సుమన్ - నగ్మా కాంబినేషన్లో ఓ చిత్రం ప్రారంభం కానుందని వార్తలు అందుతున్నాయి. 'పెద్దింటల్లుడు' తర్వాత వీరిద్దరి కాంబినేషన్లో ప్రారంభం అవుతున్న ఈ చిత్రం గురించి మరిన్ని వివరాలు త్వరలో.*



ఆమెని యింటి దగ్గర దింపాడు నారాయణ రావ్.

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు పద్మావతికి. ఎంత వద్దనుకున్నా అతడి మాటలూ తన తొడలమీద అతడి చేతి వేళ్ల కదలికా- కుడి బుగ్గ మీద వెచ్చటి అతడి ముద్దూ కలవరపెడుతూనే ఉన్నాయ్.

రెండోరోజూ వద్దనుకుంటూనే కారెక్కింది.

మూడోరోజూ అయిష్టంగానే అతడి స్పర్శని భరించింది.

భుజాల చుట్టూ చేతులేసి కావులించుకోవడం... వక్షోజాలని నిమరటం... తొడల మధ్య చీర మీదే సవిరించడం... కారు కదలికల్లోనే మీదకి వంగి ముద్దాడటం... ఉద్యోగాన్ని నిల బెట్టుకోవటానికి తప్పనిసరిగా భరించాల్సి వస్తోందని తనకి తానే నచ్చ చెప్పుకుంటోం దామె.

రిపబ్లిక్‌డే రోజు డ్రామా పూర్తయ్యాక ఆమెని తన యింటికి తీసి కెళ్ళాడు నారాయణరావు.

"ప్రతిసారీ 'కొద్దిగా హద్దు మీరాడు' అని సరిపెట్టుకుంటున్న పద్మావతి ఆ మధ్యాహ్నం అతడు పూర్తిగా హద్దులు చెరిపేస్తుంటే నిశ్శబ్దంగా కళ్లు మూసు కుంది.

నగ్నంగా బిగువులు కోల్పోని ఆమె వక్షోజాల మీద అతడి చేతి వేళ్లు కాంక్షగా బిగుసుకున్నయ్.

మనసు వారిస్తున్నా శరీరం లొంగిపోతోంది... సుఖం కోసమే కాదు- భద్రత కోసమూ!

అర్థంకాని ఏదో తృప్తితో ఆమె కళ్లు మెరుస్తున్నయ్... అసంతృప్తిలోంచి పెల్లుబికిన తృ... ప్తితో!

ఒకసారి జరిగిపోయాక తప్పుకైనా ఒప్పుకైనా పెద్ద ప్రాముఖ్యత లేనట్టే అకలయికా రెగ్యులర్‌గా మారిపోయింది.

ఓ విధమైన ఎమోషనల్ ట్రాన్స్‌లో ప్రతిసారీ అతడికి లొంగిపోతూ... తనని కేవలం కాంక్షతోనే కాదు- ప్రేమతో లాలించే అ...త...డి...తో!

జీతం పెరిగింది. ఇంట్లోకి కొత్త కొత్త వస్తువులు కానుకల రూపంలో చోటు చేసుకుంటున్నయ్.

తన భర్త గ్రహించాడో లేదో లేక గ్రహించీ నిశ్శబ్దంగా ఊరుకున్నాడో ఆమెకి తెలియదు.

సోఫాసెట్స్ కొన్న రోజు నిర్లిప్తంగా తనకేసి చూశాడు.

కలర్ టీవీ కొన్నపూట తనకేసి అభావంగా తలూపాడు.

ఒక్కోవస్తువూ పెరిగినకొద్దీ యింట్లో 'లగ్జరీ' వాతావరణం నెలకొంది. సరాసరి యింట్లోకే వస్తున్నాడు నారాయణరావు.

పిల్లలు అతడిని ప్రేమగా 'అంకుల్' అని పిలుస్తున్నారు. వచ్చిన ప్రతిసారీ తనకే కాదు. పిల్లలకీ ఖరీదైన 'కానుకలు' యిస్తున్నాడతను.

చాలీ చాలని జీతంతో కొన్నాళ్లు... సగం జీతంతో అర్థాకలితో కొన్నాళ్లు శుష్కించి మనసులు డబ్బు 'మజా' తెలిశాక ఆరోగ్యంతో మిసమిసలాడుతున్నయ్. తమకి అంత డబ్బుని అందచేస్తున్న అతడిని సుఖపెట్టటం తన 'నైతిక బాధ్యత' అని మరింత అందంగా తయారయ్యేది పద్మావతి.

"నా సక్సెస్‌కి కారణం మీ మమ్మీలాంటి టీచర్స్" అని పిల్లలముందు తెగ పొగిడే వాడు నారాయణరావు.

కళ్లు మూసుకున్న పిల్లిలా మారిపోయిన పవన్‌కుమార్ ఓ రోజు సాయంత్రం వస్తూనే చెప్పాడు చేతిలో కాగితాన్ని చూపిస్తూ.

"ఇక నువు ఉద్యోగం మానేయచ్చు. నా సస్పెన్షన్ తీరిపోయింది. కేసు గెలిచాను."

పద్మావతి కేర్‌లెస్‌గా చూస్తూ అంది.

"జాబ్ మానేయటమా... యింపాసిబుల్."

"ఏదింయింపాసిబుల్... జాబ్ మానేయడమా లేక వాడిని [illegible]"

చివ్వున తలెత్తింది పద్మావతి.

"తెలుసన్నమాట... తెలియదను కున్నానే... రెండూ మానేయను."

"నీతి మాలిన పనులు చేయడానికీ ఓ హద్దుంటుంది. నా ఓపికని పరీక్షించకు... మర్యాదగా రిజైన్ చేసెయ్."

"చెయ్యకపోతే?" కేర్‌లెస్‌గా అందామె.

"ఎంత పొగరే నీకు... రిజైన్ చేయకపోతే చంపేస్తాను. ఒళ్లుకొవ్వెక్కి..."

పగలబడి నవ్వింది పద్మావతి.

"అవున్రా... ఒళ్లు కొవ్వెక్కే ఉద్యోగం వెతుక్కున్నాను. ఆ జీవితంతో నువు అన్నం తిన్నావు. ఒళ్లు కొవ్వెక్కే కలర్ టీవీ కొన్నాను. దాంట్లో నువు రంగుల సినిమాలు చూశావు. ఒళ్లు కొవ్వెక్కే సోఫాసెట్ కొన్నాను. ఆ సోఫాలోనే నువ్విప్పుడు కూచున్నావు. ఒళ్లు కొవ్వెక్కే... ఆ నారాయణరావు ఫ్రెండయిన నీ కంపెనీ బాస్ పక్కలో పడుకుని నీ సస్పెన్షన్‌ని రద్దు చేయించాను. ఆ ఆర్డర్ కాగితాన్నే చేత్తో పట్టు కుని... నువ్వు నన్ను వదిలేస్తావా... చెప్పు... నువ్వు నన్ను వదిలేస్తావో నేనే నిన్ను వెలివెయ్యాలో... చెప్పరా యూ పింప్..."

●